**తేదీ:15/05/2018**

**దివ్రిద్ధాచలం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ (నం. E 81), 64, సౌత్ ఫోర్ట్ స్ట్రీట్, వ్రిద్ధాచలం 606001 పై ఆర్బీఐ జరిమానా విధింపు.**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం,1949 సెక్షన్ 47A(1) (b) రెడ్ విత్ సెక్షన్ 46 (4) **(కోఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనల ప్రకారం, భారతీయరిజర్వ్ బ్యాంక్ తమకు దఖలుపరచబడిన ఆధికారాలతో**ది వ్రిద్ధాచలం **కోఆపరేటివ్** అర్బన్ **బ్యాంక్ లిమిటెడ్,**(నం.E 81), 64, సౌత్ ఫోర్ట్ స్ట్రీట్, వ్రిద్ధాచలం 606001 పై ₹ 2.00 లక్షల (రెండు లక్షల రూపాయలు) నగదు జరిమానా విధించింది.జులై 1, 2013 తేదీ నాటి మాస్టర్ సర్క్యులర్ UBD.CO.BPD.MC.No.8/12.05.001/2013-14 పేరా 5 ప్రకారం, డైరెక్టర్స్ మరియు వారి బంధువులకు లోన్స్ మరియు అడ్వాన్సుల పొడిగింపును నిషేధిస్తూరిజర్వు బ్యాంకు వారుజారీ చేసిన ఆదేశాలను బ్యాంక్ ఉల్లంఘించినందులకు, ఈ జరిమానా విధించడం జరిగింది.

2. రిజర్వు బ్యాంక్ జారీ చేసిన షోకాజ్ నోటీసుకు బ్యాంకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చినది. ఈ సందర్భంగా నిజానిజాలు మరియుబ్యాంక్ ఇచ్చిన సమాధానమునుపరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై, అవి నగదు జరిమానా విధించదగినవేనని, రిజర్వు బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.

అజిత్ ప్రసాద్

పత్రికా ప్రకటన: 2017-2018/2998

అసిస్టెంట్ అడ్వైజర్